



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
మార్చి 18,2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


### ఢిల్లీలో ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో

# సీఎం రేవంత్ భేటీ

**రాజ్యసభ ఎంపీ వేం నరేందర్‌రెడ్డి పరిచయం**

**పార్టీ-ప్రభుత్వ సమన్వయంపై చర్చలు**

**రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై సమీక్ష**

**అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై దృష్టి**

**సమన్వయ కమిటీ పనితీరుపై చర్చ**

**కాంగ్రెస్ అధిష్టానం సూచనలు కీలకం**

**నేడు సోనియా, రాహుల్‌తో భేటీ అవకాశం**

న్యూఢిల్లీ, మార్చి 17: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో కీలక సమావేశాలు నిర్వహించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో వేర్వేరుగా భేటీ అయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని సీఎం ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లకు పరిచయం చేశారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా ఆయన చేసిన సేవలను వివరించారు.

**అధిష్టానం అభినందనలు**

రాజ్యసభ సభ్యత్వం కల్పించినందుకు ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లకు నరేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీగా తనదైన ముద్ర వేసేలా పనిచేయాలని ఖర్గే సూచించినట్లు సమాచారం. ఈ భేటీలో తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ పథకాల అమలు, పార్టీ కార్యకలాపాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది. ప్రభుత్వ పనితీరులో పార్టీ నేతల భాగస్వామ్యాన్ని పెంచాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం.



**సమన్వయ కమిటీపై దృష్టి**

ఏఐసీసీ ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ పనితీరును మరింత చురుకుగా మార్చాలని ఖర్గే సూచించినట్లు తెలుస్తోంది. ప్రతి రెండు నెలలకోసారి కమిటీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కలిసే అవకాశం ఉంది. అలాగే రాష్ట్ర అభివృద్ధి అంశాలపై పలువురు కేంద్రమంత్రులతో కూడా సమావేశం కానున్నారు. ఈ భేటీలకు ఎంపీలు మల్లు రవి, బలరామ్ నాయక్, సురేశ్ షెట్కార్ తదితరులు హాజరయ్యారు.



# మహిళా రుణాలపై రాజకీయ రగడ

## 57 వేల కోట్లపై కేటీఆర్ సవాల్

**రుణాలిచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న కేటీఆర్**

**భట్టి రాజీనామా చేస్తారా? అంటూ ప్రతిసవాల్**

**ఆరు గ్యారెంటీల ఫైల్‌పై ప్రశ్నల వర్షం**

**మహిళా సంక్షేమ పథకాల అమలుపై విమర్శలు**

**అసెంబ్లీలో ప్రభుత్వంపై తీవ్ర దాడి**

**కాంగ్రెస్ హామీలపై నమ్మకం లేదన్న ఆరోపణ**

**బడ్జెట్‌లో నిధుల కేటాయింపులపై డిమాండ్**

హైదరాబాద్, మార్చి 17: మహిళలకు రూ.57 వేల కోట్ల రుణాలు ఇచ్చామని ప్రభుత్వం చెబుతోందని, అయితే అవి ఎప్పుడు, ఎక్కడ, ఎవరికిచ్చారో వివరాలు వెల్లడించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆ వివరాలను ఆధారాలతో చూపిస్తే ద

(మిగతా 2వ పేజీలో)




## వైమానిక దాడిలో భద్రతా చీఫ్ అలీ లరిజానీ మృతి..

::: అధికారికంగా ప్రకటించిన ఇరాన్

## తెలంగాణలో రానున్న 4 రోజులు వర్షాలు.. పలు జిల్లాలకు హెచ్చరిక






## హైదరాబాద్‌లో రూ.1,650 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా



### ఇజ్రాయెల్ సృష్టించిన ఈ యుద్ధంతో

## మనకేం ప్రయోజనం?

::: అమెరికా కీలక అధికారి రాజీనామా

ఇరాన్‌పై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న ఈ యుద్ధానికి మద్దతు ఇవ్వలేనంటూ అమెరికాకు చెందిన కీలక అధికారి ఒకరు రాజీనామా చేశారు. అమెరికా జాతీయ ఉగ్ర నిరోధక కేంద్రం డైరెక్టర్‌గా ఉన్న జో కెంట్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్ మన దేశానికి తక్షణ ముప్పు ఏమీ కలిగించలేదని అన్నారు. ఇజ్రాయెల్ ఒత్తిడి కారణంగానే ఈ యుద్ధం ప్రారంభమైందని అన్నారు. యుద్ధం కోసం ఇజ్రాయెల్‌తో పాటు దాని శక్తిమంతమైన అమెరికన్ లాబీ నుంచి ఒత్తిడి వచ్చిందని ఆరోపించారు. తాను చాలా ఆలోచించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా యుద్ధం 18వ రోజుకు

(మిగతా 2వ పేజీలో)

# సీఎం వస్తారు... మీ నేతల్ని తీసుకురండి

**బీఫామ్‌పై పోటీ చేసిన వారందరికీ డ్రగ్స్ టెస్ట్ డిమాండ్**

**బీఆర్ఎస్ పాలనలో మాదకద్రవ్యాల విస్తృతి అన్న ఆరోపణ**

**కేసీఆర్, కేటీఆర్‌లను సభకు తీసుకురావాలన్న సవాల్**

**కాంగ్రెస్ కూడా పరీక్షలకు సిద్ధమని ప్రకటన**

**డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు**

**మండలిలో తీవ్ర వాగ్వాదం..**
**హామీల అమలుపై విపక్షాల విమర్శలు**

హైదరాబాద్, మార్చి 17: రాష్ట్రంలో మాదకద్రవ్యాల సమస్యపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర రాజకీయ వాగ్వాదం నెలకొంది. ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులకు డ్రగ్స్ పరీక్షలు చేయించాలని సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం విస్తరించిందని మహేశ్ గౌడ్ ఆరోపించారు. యువత భవిష్యత్తు ప్రమాదంలో పడిందని,





## మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు.. సిట్ ఏర్పాటు

మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు దర్యాప్తునకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. సీపీ సుధీర్ బాబు పర్యవేక్షణలో తొమ్మిది మంది అధికారులతో సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పామ్ హౌస్‌లో ఇటీవల మద్యం పార్టీ తీవ్ర కలకలం రేపింది. శనివారం రాత్రి నిర్వహించిన ఈ వేడుకలో డ్రగ్స్ వినియోగిస్తున్నారనే సమాచారం రావడంతో ఈగల్ పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. 11 మందిని పరీక్షించగా

(మిగతా 2వ పేజీలో)

# తాజ్ పూర్ గ్రామ అభివృదే లక్ష్యంగా





## సొంత నిధులతో గ్రామ సుందరీ కరణ.

## గ్రామ పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల కల్పనకు సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం నుంచి గ్రామ అభివృద్ధికై గ్రామ స్వచ్ఛతకై ప్రభుత్వ నిధుల కంటే వారి సొంత నిధులతోటే అనేక కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయంగా భావిస్తున్నారు గ్రామ ప్రజలు, కానీ సర్పంచ్ వారి భర్త సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ లక్ష్యం మాత్రం జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వారు చేస్తున్న కార్యక్రమాలు రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా పేరు రావచ్చనేది ఇటు పత్రికలు, జిల్లా అధికారులు, జిల్లా ప్రజాప్రతినిధుల నూట ఇదే మాట.!

1,పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తూ గ్రామంలో ప్రతి ఇంటికి తడి చెత్త, పొడి చెత్త డబ్బాల పంపిణీ,

2,గ్రామ కాలనీలో చెత్తాచెదారాన్ని రోడ్లపై వేయకుండా చెత్త డంపింగ్ లోనే వేయాలని ప్రతి కాలనీకి చెత్త డంపింగ్ బాక్సుల ఏర్పాటు

3,ప్రభుత్వ పాఠశాలలు బలోపేతంకై పాఠశాల లో డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసి డిజిటల్ పాఠశాలగా ఏర్పాటు చేయడం

4, గ్రామ ప్రజలు ఆధ్యాత్మిక వైపు నడిచేలా గ్రామ దేవాలయాల మౌలిక వసతుల కల్పనకు కృషి

5, గ్రామంలోని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించాలని 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష మెటీరియల్స్ ను అందిస్తూ వారికి రవాణా ఖర్చులను అందజేయడం విద్యను బలోపేతం చేయడం

6, పాఠశాల స్వయం పరిపాలన దినోత్సవం లో విద్యార్థుల కు సొంత నిధులచే ప్రోత్సాహక బహుమతులు అందించి విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని అందియ్యడం

7, కులమతాలకతీతంగా సొంత నిధులచే పీర్ల పండుగను,రంజాన్ ఇఫ్తార్ విందును ఏర్పాటు గ్రామ మైనార్టీల మన్ననలను పొందిన నేత.!

8, గ్రామంలో వృద్ధాప్యంతో కానీ అనారోగ్యంతో కానీ మరణించిన ప్రతి వ్యక్తికి వారి సొంత నిధులచే అత్యవసర దహన సంస్కారాలకు 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత వారిదే.!

9, గ్రామ ప్రధాన రహదారులపై మొలిచిన పిచ్చి చెట్లను, సొంత నిధులచే జెసిబి తో గ్రామ ప్రధాన రహదారులను అందంగా తీర్చిదిద్దుతున్న ఘనత కూడా వారిదే..!

10, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉపాధ్యాయులను, ప్రభుత్వ అధికారులను, గ్రామ పారిశుద్ధ్య కార్మికులను వారి సొంత నిధులచే సన్మానిస్తూ గ్రామ అభివృద్ధిలో వారిని మమేకం చేస్తున్న నేత

,11, గ్రామ ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ఆయుష్మాన్ భారత్ హెల్త్ సెంటర్ ని సొంత నిధులతో ప్రారంభించిన సర్పంచ్

గ్రామపంచాయతీలు ఏర్పాటై వందరోజుల లోపే "విధ్వంస గ్రామ పాలన ను వికాసం వైపు" నడిపిస్తున్న ర్యాకల సంతోష- శ్రీనివాస్ లను అభినందించాల్సిన విషయం...





## కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో 2000 మంది పాదచారులకు మజ్జిగ పంపిణీ

### వడదెబ్బ నుండి పాదచారులకు ఉపశమనం కలిగించడమే మా ప్రధాన ఉద్దేశం - కపిల్ కుమార్ అగర్వాల్

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన చల్లని మజ్జిగ కార్యక్రమంలో 2000 మందికి పైగా పాల్గొన్నారు అని తెలిపారు కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విపరీతమైన ఎండల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బాటసారుల దాహం తీర్చేందుకు విజయవాడ హైవే పైన స్వచ్ఛందంగా చల్లటి మజ్జిగను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తీవ్రమైన ఎండ వేడి వడదెబ్బ నుండి పాదచారులకు ఉపశమనం కలిగించడమే మా ప్రధాన ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి సచిన్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, ఈసీ సభ్యులు సునీల్ దరాడే, సురేష్ ధావలే, కె. నాగ్నాథ్ పాల్గొన్నారు. తమ తీరికలేని షెడ్యూల్‌లో కూడా తమ సంస్థకు సమయం కేటాయించిన నరోత్తం కుమార్ గారికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా రామ్మోహన్ సాగర్ ఏకగ్రీవ ఎన్నిక

### శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, న్యాయవాదులు, సగర సంఘం నాయకులు



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా రామ్మోహన్ సాగర్ ఏకగ్రీవ ఎన్నిక రామ్మోహన్ సాగర్ గతంలో కూడా హయత్ నగర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా రెండుసార్లు వారి సేవలను అందించారు. ఈనెల 26 తేదీన ఎలక్షన్స్ ఉండగా వారి ప్రత్యర్థి నామినేషన్ ఉపసంహరణ కావడంతో రామ్మోహన్ సాగర్ ను ఏకగ్రీవంగా హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గా ఎన్నుకోవడం జరిగింది. బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎన్నికైన రామ్మోహన్ సాగర్ కు పలువురు న్యాయవాదులు, సగర సంఘం నాయకులు, వారి మిత్రులు, పత్రికా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు

## మీర్ పేట డివిజన్లో రెండు రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా చేయాలి

### - మీర్ పేట మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ యాదవ్

బాలాపూర్, వార్త మిర్రర్ మీర్ పేట్ 60వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో మరియు వీకర్ సెక్షన్లలో మంచినీటి సరఫరా సక్రమంగా జరగక పోవడం వల్ల ప్రజలు తీవ్ర అవస్థల పాలవుతున్నారు. నాలుగు రోజులకు ఒకసారి కూడా మంచి నీటిని సరఫరా సరిగ్గా జరగడం లేదని , రెండు రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా చేయాలని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ కోరారు. అలాగే జిల్లెల్లగూడ ( బీరప్ప గడ్డ )మల్ రెడ్డి రంగారెడ్డి నగర్ కాలనీలో నిర్మించిన 20 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ కి పూర్తిగా నీటిని సరఫరా చేసి ప్రజల అవసరాలకు తీర్చాలని ఆయన కోరారు. జిహెచ్ఎంసి 60వ డివిజన్ లో హెచ్ఎండబ్ల్యూఎస్ వాటర్ సప్లై వైశాలి నగర్ డివిజన్, సాహెబ్ నగర్ డివిజన్లు గా ఉన్నాయని, వాటిని ఒకే కార్యాలయం క్రింద పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సాహెబ్ నగర్ డీజీఎం రేఖ, మేనేజర్ పవన్ కుమార్ లకు వినతి పత్రం అందజేశారు. డీజీఎం రేఖ స్పందిస్తూ పది రోజుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తామని అనిల్ కుమార్ యాదవ్ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి సామ్రాట్ నగర్ కాలనీ అధ్యక్షులు ధారాల మధు, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మరియు నరసింహా చారి ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.



## డబ్బులు కొట్టు అక్రమ నిర్మాణాలు చేపట్టు

### నిబంధనలు గిబంధనలు జాంతానై

### చర్లపల్లిలో అడుగడుగునా అక్రమ నిర్మాణాలే


### నోటీసులు సరే - చర్యలేవి

### అక్రమ సంపాదనకు ప్లానింగ్ అధికారుల పెద్దపీట






కాప్రా,వార్త మిర్రర్, మార్చి 17 :కాప్రా సర్కిల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలు చేపడుతు న్నారా... అయితే సరే... డబ్బులు కొట్టు అక్రమ నిర్మాణాలు చేపట్టు... నిబంధనలు గిబం ధనలు జాంతానై... నోటీ సులు సరే చర్యలు తీసుకోము... అనే ధోరణిలో కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం పనిచేస్తుందని స్థానికులు వాపోతున్నారు . అక్రమ సంపాదనకు టౌన్ ప్లానింగ్ అధికారులు పెద్దపీట వేస్తున్నారని వారు విమర్శిస్తు న్నారు . సర్కిల్ పరిధిలోని ప్రతి డివిజన్లో అడుగడుగున అక్రమ నిర్మాణాలు రాజ్యమేలుతున్నాయి . అధికారులు తీసుకుం టున్న చర్యలు దాదాపు శూన్యమే అని చెప్పవచ్చు . ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది ప్రతి నిర్మాణం మాకు ఏంటి అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారని అడుగడుగునా చర్చించుకుంటున్న తీరు. చర్లపల్లి డివిజన్ చర్లపల్లి రైల్వే స్టేషన్ వెనుక భాగంలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం కావడంతో స్థానికంగా వ్యాపార కార్యకలాపాలు ముమ్మరమయ్యాయి. దీంతో ప్రధాన రహదారిపై అక్రమ నిర్మాణాల జోరు ఊపందుకుంది. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రధాన రహదారి పక్కనే షట్టర్లు నిర్మిస్తున్నా, అధికారులు మాత్రం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి పునర్విభజనతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు అయిన నేపథ్యంలో అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తుండడంతో రోజు రోజుకు అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వేరుస్తున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలతో కార్పొరేషన్ కు రావలసిన ఆదాయానికి గండిపడు తుందని స్థానికులు వాపోతున్నారు. అక్రమ షట్టర్ల నిర్మాణం పై అనేక ఫిర్యాదులు వెల్లువెత్తు తున్న కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అంతు పట్టడం లేదు. టౌన్ ప్లానింగ్ అధికారులు మాట్లాడుతూ రెండు నోటీసులు ఇచ్చాం... త్వరలో చర్యలు తీసుకుంటామని మాటలు దాటవేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇప్పటికైనా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు జోక్యం చేసుకొని చర్లపల్లి ప్రధాన రహదారిపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.









# సంసద్ ఖేల్ పోస్టర్లు ఆవిష్కరణ మహోత్సవం

## - రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి


కల్వకుర్తి మార్చి 17 వార్త మిర్రర్ ప్రతినిధి:ఊర్కొండ మండల కేంద్రంలో భారతదేశపు అతిపెద్ద క్రీడా వేడుకగా పేరుగాంచిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ పోస్టర్లు ను బీజేపీ పార్టీ కార్యాలయంలో మంగళ వారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు.పాలమూరు పార్లమెంటు పరిధిలో నిర్వహిస్తున్న ఈ మహోత్సవంలో భాగంగా అన్ని మండలాలు, నియోజకవర్గ కేంద్రాల్లో పార్లమెంటు స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులు, యువత ఈ పోటీల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కే. రాజేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు శివ, ప్రవీణ్ రెడ్డి, రవీందర్, సందీప్, మల్లేష్, అఖిల్, లక్ష్మణ్ గౌడ్, బీజేవై మండల అధ్యక్షుడు పూర్ణచందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, గిరిజన మోర్చా అధ్యక్షుడు కిరణ్ నాయక్, రామాంజనేయులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ లోని హరిజన బస్తీ లో ఈరాన్ వీరయ్య, యాదయ్య,నివాసం వద్దఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి మాదాపూర్ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ ని ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.



# నూతన పంచాగం పుస్తకశీ ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి 17 ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది నూతన పంచాంగం పుస్తకాన్ని జగిత్యాల జిల్లా ఆడిషినల్ కలెక్టర్ శ్రీ రాజగౌడ్ కలెక్టరేట్ లోని వారి కార్యాలయం లో ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమశీలో లింగాయత్ సమాజం శ్రీ అంగడి మఠం భునేశ్వర్, నిరంజన్, గురులింగు మఠం వినయ్, చిట్యాల భూమయ్య, మహేష్ తదితరులు ఫాల్గొన్నారు....




# భూభారతి 2025 భూ సర్వే రీ సర్వే అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 17

రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి మొదలు పెట్టిన భూభారతి భూ సర్వే, రీ సర్వే లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ధావన్ పల్లి గ్రామంలో భూభారతి 2025 - భూ సర్వే లో భాగముగా రీ సర్వే అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత పాల్గొనగా గ్రామంలో ఎటువంటి భూ సమస్యలు కొత్తవి పునరావృతం కాకుండా పాత సమస్యలకు ముగింపు పలికేలా రైతులు రీ సర్వే లో భాగస్వాములు కావలని తెలియచేశారు. సర్వే అనంతరం భూదార్ కార్డులు జారీ చేస్తారు అని కూడ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీవో మధుసూదన్, తహసిల్దార్ నాగార్జున, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కిషన్ ప్రసాద్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే విఠల్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మయ్య, మండల సర్వే అధికారి నరేందర్, గ్రామ సర్పంచ్ ప్రసాద్, కార్యదర్శి, జి పి ఓ లు లావణ్య, స్వప్న, లైసెన్సు సర్వేయర్లు ప్రభాస్, వంశీ, రాంసింగ్, గ్రామ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

# బాలింగ్ గౌతమ్ గౌడ్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు..

## పాల్గొన్న పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ ..





హాఫిజ్ పేట్ వార్త మిర్రర్ : రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్పేట్ లో సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దేవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని , ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆదేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో ఘనంగా తెలుగు ప్రతిభా పరీక్షలు

## విద్యార్థుల్లో మాతృభాషపై మక్కువ పెంపొందించాలి: డిఈవో కె. రాము



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 17

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి డివిజన్ స్థాయి తెలుగు ప్రతిభా పరీక్షలు తెలుగు ఫోరం డివిజన్ అధ్యక్షులు చొప్పరి శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా విద్యాధికారి కె. రాము ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ నాణ్యమైన విద్య ఎంతో అవసరమని, విద్యార్థులు కనీస సామర్థ్యాలలో నైపుణ్యత సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. "దేశ భాషలందు తెలుగు లెస్స" అన్నట్లుగా మాతృభాష ఔన్నత్యం అపారమని పేర్కొన్నారు. మన నుంచే మార్పు ప్రారంభమవ్వాలని, చక్కటి భాషాభ్యాసం ద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలరని తెలిపారు. మాతృభాషలో పట్టు ఉంటే ఇతర భాషల్లోనూ ప్రతిభ కనబరచగలరని, జగిత్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు, హిందీ పండితులను నియమించాలని, కనీసం పదవ తరగతి వరకు మాతృభాషలోనే విద్యాబోధన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రతిభా పరీక్షల్లో మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని సుమారు 50 పాఠశాలల నుండి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు డివిజన్, మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు నగదు పురస్కారాలు అందజేశారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాలు అందించారు. మెట్ పల్లి డివిజన్ తెలుగు ఫోరం, ఆర్.యు.పి.పి జిల్లా శాఖల ఆధ్వర్యంలో డిఈవోతో పాటు మండల విద్యాధికారులను ఘనంగా సన్మానించారు. డిఈవో కె. రాము, మెట్‌పల్లి ఎంఈవో కనకతార, మల్లాపూర్ ఎంఈవో దామోదర్ రెడ్డి, ఆర్.యు.పి.పి జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, తెలుగు ఫోరం నాయకులు చొప్పరి శ్రీనివాస్, వి. హరికృష్ణలు బహుమతులు అందజేశారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులను డిఈవో చేతుల మీదుగా సన్మానించగా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రశ్నపత్రాల రూపకర్త డా.ముత్యంపేట్ గంగాధర్, తంగళ్ళపల్లి నవీన్ కుమార్, కామర్తి సత్యనారాయణ, ఆకు రాజేందర్, పుప్పాల విజయసేన్, గుగులావత్ తిరుపతి నాయక్, వికాస్, భూలక్ష్మి,కవిత, శారద, భాగ్యలక్ష్మి, సత్యవతి, కొరిడె రమేష్, చిద్రాల వేణుగోపాల్ పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా భజనోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 17జగిత్యాల రూరల్ మండలం గోపాలావుపేట గ్రామంలోని నూతనశీగా ప్రతిష్టించిన ఆంజనేయ స్వామి దేవాలయంలో మాస శివరాత్రిని పురస్కరించుకొని హనుమాన్ భజన మండలి అల్లిపూర్ బండారి ముత్తయ్య ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనుమల మల్లేశం, తోడిటి శేఖర్, పొట్టవత్తిని నాగభూషణం, నామని గణేష్, మహిళలు, జగిత్యాల భజనపరులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై దాడి తీవ్రంగాఖండిస్తున్నాం

## ముదిగొండ ఎల్లేష్ మాదిగ మాదిగ హక్కుల దండోరా నల్లగొండ జిల్లా ఇంచార్జ్



దేవరకొండ మార్చి 17 వార్త మిర్రర్ :ఉమ్మడి నల్లగొండ జిల్లా, ప్రస్తుతం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఇంటిపై బీజేవైఎం నాయకుల దాడిని మాదిగ హక్కుల దండోరా,వీఎణ నల్గొండ జిల్లా పక్షాన,జిల్లా ఇన్చార్జ్ ముదిగొండ ఎల్లేష్ మాదిగ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు, ప్రజలతో ఎన్నుకోబడిన ఒక ప్రజా ప్రతినిధి, నియోజవర్గానికి శాసనసభ్యులు మందుల సామెల్ లాంటి నాయకుల ఇండ్లపైన దాడులు చేస్తే దేశంలో ప్రజాస్వామ్యం ఎక్కడుందని ప్రశ్నించారు, హైదరాబాద్ బోడుపల్లో ఎశ్రీఖ నివాసంపై బిజెపి నాయకులు క్రూర మృగాల్లాగా ప్రవర్తిస్తూ దండయాత్ర చేయడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అని అన్నారు, ఒక దళిత ఎమ్మెల్యే అయినందుకు అంత అహంకారంతో దాడి చేశారని అన్నారు,



# జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 17 : ఆర్య నగర్ యూత్ అసోసియేషన్ నాయకులు కుమార్ షాను నేతృత్వంలో స్థానిక యువకులు సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ మంగతాయారును ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు.వచ్చే నెల ఏప్రిల్‌లో మహనీయుల జయంతి వేడుకలను పురస్కరించుకుని శాంతినగర్, లాలాపేట, ఇసుక బాయి తదితర ప్రాంతాల్లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా విగ్రహాల పరిసరాల్లో పెయింటింగ్, క్లీనింగ్, వెల్డింగ్ వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి, వేడుకలకు సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్‌ను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఆర్య నగర్ యువకులు కుమార్ షాను, వినోబా నగర్‌కు చెందిన శ్రీకాంత్, సీబీఎన్ నగర్ అశోక్, కరుణాకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలకు అన్యాయం: ఏఐసీసీ కోఆర్డినేషన్ కమిటీలో ప్రాతినిధ్యం లేదని ట్రైబల్ జేఏసీ ఆగ్రహం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 17... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏఐసీసీ నియమించిన కోఆర్డినేషన్ కమిటీలో లంబాడి వర్గానికి ప్రాతినిధ్యం లేకపోవడం తీవ్ర అన్యాయమని ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ చైర్మన్ రవీందర్ నాయక్ విమర్శించారు. ఈ విషయంపై ఆయన విడుదల చేసిన ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.లంబాడీలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు ఇచ్చినప్పటికీ, వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు "ఇందిరమ్మ రాజ్యం" తీసుకొచ్చింది లంబాడీలేనని చెప్పుకుంటూ, మరోవైపు వారికి కీలక పదవులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన లంబాడీలకు ఇప్పటివరకు మంత్రి పదవి ఇవ్వకపోవడం, కార్పొరేషన్లలో నిధులు కేటాయించకపోవడం, సబ్సిడీ రుణాలు మంజూరు చేయకపోవడం, పార్టీ పదవుల్లో ప్రాధాన్యత లేకపోవడం వంటి అంశాలను ఆయన ఉదాహరణలుగా పేర్కొన్నారు.తక్షణమే ఏఐసీసీ కోఆర్డినేషన్ కమిటీలో లంబాడీలకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఏఐసీసీ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నాయకులను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుని ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.





# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ మార్చి 17( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక,ఆరోగ్యకరమైన ప్రారంభాలు - ఆశాజనక భవిష్యత్తులు కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి జిల్లా వైద్యాధికారి యశోద మేడం తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రవీనా, డాక్టర్ జోష్నా, వార్డ్ మెంబర్లు పందుల యాదగిరి గౌడ్, కట్ల వనజ భాస్కరాచారి క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, గ్రామ పంచాయతీ కారోబార్ పున్నం యాదగిరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చల్లని పొదరిల్లు





మధ్యలో ఓ నాలుగు రోజులు వానలు దంచికొట్టాయి. వాతావరణం కొంత చల్లగా అనిపించింది. మళ్లీ ఎండలు ముదురుతున్నాయి. వేసవి తీవ్రత తెలిసివస్తున్నది. బయట వాతావరణం ఎలా ఉన్నా.. ఇంటికొచ్చాక అయినా చల్లగా అనిపించకపోతే.. నరకమే. చల్లదనం అనేది కొంతవరకు మనసుకు సంబంధించిన వ్యవహారం కూడా. ఎరుపు, నీలం, గోధుమ.. తదితర ముదురు వన్నెలు మనమనసును బెదరగొడతాయి. గోడలకు లేత వర్ణాలనే ఎంచుకోవాలి. ఆ చల్లని రంగుల మధ్య సముద్రతీరంలో ఉన్న అనుభూతి పొందుతాం. మినీ ఫౌంటెన్‌ను గది అలంకరణలో భాగం చేసుకోండి. ఆ జల్లుల చల్లదనాన్ని ఆస్వాదిస్తూ కాసేపు ఎండవేడిని మరిచిపోండి. కొన్ని అత్తర్లు చల్లని అనుభూతిని ఇస్తాయి. ఇంకొన్ని ఘాటైన వాసనలతో ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఉదాహరణకు పెప్పర్‌మింట్ ఆయిల్‌కు చల్లదనపు గుబాళింపులు పంచే గుణం ఉంది. సాధ్యమైనంత వరకు కాటన్, లినెన్ వస్త్రాలనే ధరించాలి. వాటికి శ్వాసించే గుణం ఉంటుంది. కాబట్టే, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేయవు. కర్టెన్లు, బెడ్‌షీట్స్, దుప్పట్లు.. దేనికైనా జై కాటన్ అనాల్సిందే. సింథటిక్ మెటీరియల్ వాతావరణంలో వేడిని సృష్టిస్తుంది. మన ఇంట్లో ఎయిర్ కండిషనర్ ఏ వైపున పెట్టామన్నదీ ముఖ్యమే. ఏసీని పడమర, ఉత్తర భాగాల్లో బిగించాలి. అప్పుడే గాలి సమంగా విస్తరిస్తుంది. గృహాలంకరణలో మొక్కలను కూడా భాగం చేయండి. తూర్పు, ఉత్తరం, ఈశాన్యం.. కుండీలు ఉంచేందుకు అనువైన ప్రదేశాలు.



# ఎల్లో కలర్ వాటర్ మిలన్!

కరీంనగర్, ఏప్రిల్ 17 : కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పలువురు రైతులు అరుదైన ఎల్లో వాటర్ మిలన్ పండిస్తున్నారు. కరీంనగర్ మండలం గోపాల్‌పూర్‌కు చెందిన మంద రాధ, తిరుపతి రైతు దంపతులు కొన్నేండ్లుగా సాగు చేస్తున్నారు. ఈ సారి కూడా నాలుగు ఎకరాల్లో పంట వేయగా ఎకరాకు సుమారు 15 టన్నుల దిగుబడి వస్తున్నట్టు రైతు మంద రాధ తెలిపారు. కిలోకు రూ. 20 చొప్పున రిలయన్స్, ఫ్యూర్ నేచర్, మోర్ వంటి కార్పొరేట్ షాపింగ్ మాల్స్ నిర్వాహకులు కొనుగోలు చేసుకుంటున్నారు. పైన పసుపు రంగులో కనిపించే ఈ కాయ లోపల ఎరుపు రంగులో ఉంటుంది. చూడగానే తినాలనిపించేలా, చాలా రుచిగా కూడా ఉంటుంది. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పెంబట్లకు చెందిన బండారి వెంకటేశ్ కూడా ఈ రకం వాటర్ మిలన్ పండించారు. కిలో రూ.40 చొప్పున జగిత్యాలలో విక్రయిస్తున్నారు.

# ఫ్రిజ్‌లో పెట్టి తినొచ్చా?

**ఫ్రిజ్‌లో పెట్టిన ఆహారం ఎంత వరకూ మంచిది. చల్లదనం వల్ల ఆహార పదార్థాల జీవితకాలం పెరుగుతుంది అంటారు కదా! కూర, పప్పులాంటివి కూడా ఫ్రిజ్‌లో పెట్టుకుని మరుసటి రోజు తినొచ్చా?**

ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఆహార పదార్థాల జీవితకాలం పెరుగుతుందన్నమాట నిజమే. అయితే రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేసేందుకు, వాటిని తీసి మళ్లీ తినేందుకు కొన్ని ప్రత్యేక పద్ధతులు ఉన్నాయి. ముఖ్యంగా, ఫ్రిజ్‌లో పెట్టిన ఏ పదార్థాన్ని అయినా బయటికి తీశాక.. గది ఉష్ణోగ్రతకు వచ్చేదాకా ఉంచి.. ఆ తర్వాతే వినియోగించాలి. దీన్ని ఇంగ్లిష్‌లో 'తావింగ్' అంటాం. పప్పు, కూరల్లాంటి వండిన పదార్థాలను నిల్వ చేయాలి అనుకుంటే.. వండిన రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అలా అయితేనే దాదాపు 48 గంటల వరకూ పాడవకుండా ఉంటాయి. రెండు గంటల తర్వాత నుంచీ వండిన పదార్థాల్లో బ్యాక్టీరియా పెరుగుదల మొదలవుతుంది. అదే వండని మాంసాన్ని నిలువ చేయాలంటే మాత్రం డీప్‌ఫ్రిజ్ ఉపయోగించాలి. అందులో ఉంచి ఫ్రీజర్ ఆన్ చేస్తే మాంసం రెండు రోజుల దాకా నిలువ ఉంటుంది. పండ్లూ, కూరగాయల్లాంటివి వారం నుంచి పది రోజుల దాకా పాడవకుండా ఉంటాయి. ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డీఏ) ప్రకారం ఉడికించిన ఏ పదార్థాన్ని అయినా.. ఎలాంటి వాతావరణంలో నిల్వ చేసినా.. గరిష్ఠంగా వారం రోజుల వరకు మాత్రమే తినాలి. అలాగే స్ట్రాబెర్రీలు, ములక్కాడలాంటి వాటిని గడ్డ కట్టించి మూడు, నాలుగు నెలలకుపైగా నిలువ ఉంచుతారు. అయితే అప్పటికప్పుడు తినే ఆహార పదార్థాలతో పోలిస్తే రోజుల తరబడి నిల్వ ఉంచిన వాటిలోని పోషక విలువలు సన్నగిల్లుతాయి. ఆస్తమా, సైనసైటిస్, శ్వాస సంబంధ సమస్యలు ఉన్నవారు మాత్రం ఆరోగ్య కారణాల రీత్యా నిలువ ఆహారానికి దూరంగా ఉండాలి. తాజా పదార్థాలను మాత్రమే తినడం మంచిది.

# విహారయాత్రలకు వెళ్లేప్పుడు ఎలాంటి ఆహారం తినాలి..

%మనం ఆహారాన్ని ఎంచుకునేప్పుడు సీజనల్..లోకల్.. ఈ రెండిటికీ ప్రాధాన్యమివ్వాలి. ఏ ఆహారమైనా స్థానిక వాతావరణానికి సరిపడేలా ఉంటుంది. అలాగే అక్కడి పండ్లూ, కూరల్లోని పోషకాలు కూడా ఆ ప్రాంతపు అవసరాలకు తగ్గట్టుగా లభిస్తాయి. కాబట్టి ఇతర రాష్ట్రాలు, దేశం.. ఎక్కడికి వెళ్లినా ఆ సీజన్‌లో, ఆ ప్రాంతంలో దొరికే వాటికే ప్రాధాన్యమివ్వండి. అయితే, ఆహారం ఏదైనా డీప్‌ఫ్రైలకు దూరంగా ఉండటం మంచిది. వేసవిలో ఈ జాగ్రత్త మరీ ముఖ్యం. అప్పుడే అరుగుదల సులభంగా ఉంటుంది. అయితే, ఇప్పటిదాకా ఎప్పుడూ తినని కొత్త ఆహారాన్ని రుచి చూడాలనుకున్నప్పుడు.. అది కూడా ముఖ్యంగా మాంసా హారమైతే, తప్పకుండా మధ్యాహ్న భోజనంతోనే ముగించేయండి. పొరపాటున ఇబ్బంది పెట్టినా రాత్రికల్లా సర్దుకుంటుంది. డాక్టర్‌ను కలవాల్సి వచ్చినా పగటిపూట కాబట్టి సులభమే. సాయంత్రం భోజనంలో తప్పకుండా పెరుగన్నం లేదా మజ్జిగ ఉండేలా చూసుకోండి. జీర్ణాశయ సమస్యల్ని ఇది సరిచేస్తుంది. రాత్రిపూట మితంగా తింటేనే మేలు. వేసవి కనుక ఎప్పటికప్పుడు నీళ్లు తాగుతూ ఉండండి. బాటిల్ నీళ్లకే మొగ్గు చూపండి. బ్రేక్‌ఫాస్ట్‌లో బాయిల్డ్ ఎగ్, మధ్యమధ్యలో కాలక్షేపానికి బాదం, వాల్‌నట్ లాంటివి తీసుకుంటే ఉత్సాహంగా ఉంటుంది. బాగా తిరగగలం. అప్పుడప్పుడూ గింజలు తినడం వల్ల చాలాసేపు ఆకలి వేయదు. దీంతో అడ్డమైందీ తినేసే ప్రమాదం ఉండదు. శుభకార్యాలకు వెళ్లినప్పుడు భోజనానికి ముందు సలాడ్ తీసుకుంటే సరి. సగం కడుపు నిండిపోతుంది. దీనివల్ల మిగతా రుచులు మరీ ఎక్కువ తినలేం. సురక్షితమైన మంచినీళ్లూ ముఖ్యమే.



# రోగాల షేక్

ఎర్రటి ఎండలో కాస్తంత దూరం నడవగానే చెమటలు కారిపోతాయి. తీవ్రంగా అలసిపోతాం. దాహమేస్తుంది. ఆ సమయంలో నోరూరించే మిల్క్‌షేక్ కనిపిస్తే? మరో ఆలోచన లేకుండా లాగించేస్తాం. కమ్మకమ్మని.. చిక్కచిక్కని.. మిల్క్‌షేక్‌ను ఏ సీజన్‌లో అయినా కాదనలేం. బాదం, బనానా, మ్యాంగో, స్ట్రాబెర్రీ.. ఇలా రకరకాల షేక్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. నోటికి కాస్త రుచిగా అనిపించినా, వీటివల్ల ఆరోగ్యానికి చేటే అని హెచ్చరిస్తున్నారు నిపుణులు. వీటి కంటే పండ్లరసాలే మేలని సూచిస్తున్నారు.చాలామంది మిల్క్‌షేక్ అనగానే స్వచ్ఛమైన పాలు, పండ్లతో చేస్తారనుకుంటారు. నిజానికి అవేవీ అసలు పండ్లు కాదు. రుచి కోసం రసాయన ఫ్లేవర్స్ కలుపుతారంతే. నిజమైన పాలు, పండ్లు వాడినా కూడా.. ఈ కాంబినేషన్ సరికాదని చెబుతున్నది ఆయుర్వేదం. దీనివల్ల ఎన్నో జీర్ణ సంబంధ రుగ్మతలకు అవకాశం ఇచ్చినట్టే. గ్యాస్ట్రిక్ సమస్య, వికారం, ఎసిడిటీ, ఛాతీలో మంటతోపాటు పేగు సంబంధ వ్యాధులకు మిల్క్ షేక్స్ కారణం అవుతున్నాయట. అందులోనూ బనానా మిల్క్ షేక్స్ సైనస్ గ్రంథులపై ప్రభావం చూపుతాయట. మ్యాంగో మిల్క్‌షేక్ పేగు సమస్యలకు కారణం అవుతుందట. తయారీ సమయంలో కల్తీ నీళ్లు వాడినట్టయితే.. మరిన్ని రోగాలను పుచ్చుకున్నట్టే. కాబట్టి, జాగ్రత్త!



# పండంటి గోళ్లు



గోళ్లరంగు నెయిల్ ఆర్ట్‌గా మారి చాలా కాలమైంది. ఎప్పటికప్పుడు సరికొత్త డిజైన్లతో పరిగెత్తే ఫ్యాషన్‌కి పిల్లకాలువలా తయారైంది. ఇప్పుడు చెర్రీపండ్ల అందాన్నీ సంతరించుకుని సరికొత్తగా ముస్తాబవుతున్నది. ఇన్‌స్టాగ్రామ్ సహా చాలా సోషల్ మీడియా మాధ్యమాల్లో బ్యూటీ ఇన్‌ఫ్లుయెన్సర్లంతా 'చెర్రీ నెయిల్స్'కే ఓటేస్తున్నారు. ఆకుపచ్చ ఆకులు, తొడిమెలతో ఎర్రటి చెర్రీ పండ్లు గోళ్ల

